# విధి వక్రించింది

మాదిరాజు లక్ష్మీనరసింహారావు

మొదటిసారి రామయ్యగారి పాట పది వేలరూపాయలు.

సత్యనారాయణగారి చెవిని ఆమాటలు తాకే సరికి ఆయన అవమానంతో కుంగిపోయాడు. ఒకప్పుడు ఆ ఊళ్లో పెద్దమోతుబరి. కాని నేడు నడి బజార్లో అప్పులవారి చేతుల్లో కీలుబొమ్మ.

... సత్యనారాయణగారి కుటుంబం ఆ ఊరిలోకెల్లా సంపన్నమైన కుటుంబం. సత్యనారాయణగారి తండ్రి సీతారామయ్యగారు మొట్టమొదట సామాన్యమైన కుటుంబంలో జన్మించాడు. బుద్ధిశాలి. మొదట చిన్న బియ్యపు వ్యాపారం ప్రారంభించాడు. అదృష్టం కలిసివచ్చి ఆ వ్యాపారం అనతి కాలంలోనే పెద్ద వ్యాపారంగా తయారయింది. ఆయనక్రింద పదిమంది గుమాస్తాలతో వ్యాపారం బ్రహ్మాండంగా సాగుతుంది. వ్యాపారమే కాక, వడ్డీ వ్యాపారంకూడా ప్రారంభించాడు అవి రెండో ప్రపంచ సంగ్రామం ప్రారంభమయిన రోజులు. యుద్ధం విరాళాలని పేదరైతులవద్ద, పేద ప్రజలవద్ద బ్రిటిషు ప్రభుత్వంవారు డబ్బు గుంజసాగారు. వర్షాలు లేక సరిగ్గా పంటలు పండక రైతులు క్షీణించసాగారు. బజార్లో ధాన్యం అంతా సైనికుల కని బ్రిటిషువారు తమ దేశానికి తరలించుకోసాగారు. యిక్కడే ప్రజలకు బ్లాక్‌మార్కెట్‌దార్ల బాధలు అధికమవసాగాయి. రైతులు పొలాన్ని సాగుచెయ్యడానికి డబ్బులేక అధిక వడ్డీలకు డబ్బు అప్పుతీసుకు వచ్చి పొలాల్లో క్రుమ్మరించసాగారు. అదంతా బూడిదలో పోసిన పన్నీరయింది.

బ్రిటీషు సామ్రాజ్యవాదులు అమాయకపు ప్రజలను బాధపెడుతుంటే యీ బ్లాక్ మార్కెట్ వ్యాపారస్తులు వారిని యింకా పీడించసాగారు. సీతారామయ్యగారి రెండు వ్యాపారాలు దేదీప్యమానంగా సాగసాగాయి. పట్టినదంతా బంగారంలా అయింది. ఆయన చేసిన డబ్బు వెనకాల పేద ప్రజల హాహాకారాలు, పెడబొబ్బలు తాకలేదు. లక్షరూపాయలు యుద్ధ నిధికి విరాళమిచ్చి రావుబహద్దూర్ బిరుదొకటి కొనుక్కున్నారు. దాంతో ప్రభుత్వ సహాయంకూడా అందింది. యీ విధంగా అనతి కాలంలోనే లక్షాధికారిగా చలామణి అయ్యాడు సీతారామయ్యగారు. సీతారామయ్యగారికి ఒక్కడే సంతానం. ఆయనే సత్యనారాయణగారు.

సత్యనారాయణగారి అన్ని విషయాల్లో తండ్రికి వ్యతిరేకభావాలు కలవాడు. చిన్నతనంనుంచి మెత్తని హృదయం కష్టాలు చూడలేని హృదయం. సీతారామయ్యగారు గుండెజబ్బుతో సర్వదా స్థితికి ఏకైకవారసుడైయ్యాడు వ్యాపారం అక్రమమని తండ్రి వ్యాపారాన్ని విరమించాడు.

అవి స్వాతంత్ర్యపోరాటం ముమ్మరంగా సాగుతున్న రోజులు. అనేకమంది ప్రజలు మహాత్మా గాంధీపిలుపునందుకొని స్వాతంత్ర్యం గాను దుంకి బ్రిటిషువారి నెదిరించి సత్యాగ్రహాలలో పాల్గొంటున్న రోజులు. స్వాతంత్ర్య ప్రియుడు సత్యనారాయణగారికి గాంధీజీ సిద్ధాంతాలు ఆకర్షించాయి. కాంగ్రెసు వాదియయ్యాడు. తనయావదాస్తిని ప్రజలకే వినియోగించాలని నిర్ణయించాడు.

తన గ్రామంలోని వెయ్యి యిండ్లలో ఇంటికొక ఛరకా సరఫరా చేసి ప్రతి ఇంటా నూలు తయారుచేయించి స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాడు. తనగ్రామంలో చెఱువు గండ్లు తెగి రైతులు బాధలు పడుతుంటే పదివేల రూపాయలు పెట్టి చెఱువు బాగుచేయించి యిచ్చాడు. యిట్లా డబ్బంతా ప్రజలకే ఖర్చు పెట్టసాగాడు. ఖర్చు పెడుతుంటే కొండ లైనా తరుగుతాయన్నట్లు ఒక్కొక్కటి కరుగసాగింది.

స్వాతంత్ర్య పోరాటం ముగిసింది. స్వాతంత్ర్య ప్రకటన జరిగింది. దాంతో మళ్ళీ అవినీతిపరులు, స్వార్థపరులు అధికారాలకోసం తాపత్రయపడసాగారు. నిస్వార్థపరుడు సత్యనారాయణగారు వీటికి దేనికోసం తాపత్రయపడలేదు.

ఆ సంఘటన యింకా ఆయన కళ్లల్లో మెదలుతూనే ఉన్నది. ఆ ముద్ర యింకా ఆయన కళ్లనుండి చెదిరిపోలేదు. ఆ సంవత్సరము ఆ గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించి పేద ప్రజల యిల్లు కాల్చింది. ఆ దావానలానికి యెన్నో నోరులేని పశువులు, గడ్డివాములు, యిళ్లు ఆహుతి అయ్యాయి. ఆ పేద ప్రజల ఆస్తులన్నీ బూడిదగా తయారయ్యాయి. వారి ఆక్రందనలతో ఆ భూమి అంతా ప్రతిధ్వనించింది. పసిపిల్లలు పాలు దొరకక చేసె ఆక్రందనలు సత్యనారాయణగారి హృదయాన్ని కలచివేశాయి. కాని ఆ సమయంలో ఆయనవద్ద చిల్లిగవ్వ లేదు. ఆ ప్రజలకు ప్రభుత్వం వద్ద నుంచి యేవిధమైన సహాయం అందలేదు. మార్వాడీదగ్గర యిల్లు తాకట్టుపెట్టి పదివేల రూపాయలు అప్పుతెచ్చి ఆ ప్రజల ఆక్రందనలు తీర్చాడు. ఆ పసిపాపల యేడుపులు ఉపశమిల్లాయి. ఆకలి బాధలను తీర్చుకున్న ప్రజలు కొద్దిగా ఉపశమిల్లారు. ఆయన్ని పొగడని నోరు లేదు. ఆకలితో అల్లాడిన ప్రజలకు అన్నం తినిపించానని ఆయన సంతృప్తి పడ్డాడు.

కాని విధి ఆయనమీద వక్రించింది. స్వాతంత్ర్యసమరంలో వీరావేశంతో ఆయన చేసిన అప్పులు ఒక్కొక్కటి రాసాగాయి. పది లక్షల ఆస్తి కర్పూరంలా కరిగిపోయింది. తిండి కోసమే ఆయన అవస్థ పడసాగాడు. కాని

(తరువాయి 17 వ పేజి

## ★ భయం ★

(13 వ పేజీ తరువాయి)

మెట్లవైపు నడిచాడు చలపతి. చెక్క మెట్లమీద అంగుళం మందాన దుమ్ము ఉంది. చలపతి ఆగి సిగిరెట్ తీశాడు. అగ్గిపుల్ల వెలగ లేదు. మరొకటి వెలిగించాడు. సిగిరెట్ వెలిగింది. మెట్లు ఎక్కబోతూ ఆగిపోయాడు చలపతి. మేడమీద ఎవరో అటూ ఇటూ కదిలిన చప్పుడు. వెనకకు తిరిగి రాజు ముఖం లోకి పరీక్షగా చూశాడు. రాజు ఏదో అన బోయి ఆగిపోయాడు. పెదాలు విపరీతంగా వణుకుతున్నాయి.

'భయం వేస్తోందా ?' అడిగాడు చలపతి

రాజు సమాధానం ఇవ్వలేదు.

చలపతి ఒకొక్క మెట్టు శబ్దం కాకుండా ఎక్కాడు. మేడమీద ఒకటే గది ఉంది. గోడలకు పెచ్చులు ఊడిపోయాయి. గది శుభ్రంగా తుడిచి ఉంది. గది మధ్యలో ఒక చిరిగిపోయిన పాత టవలు పరచి ఉంది. టవలుమీద అక్కడక్కడా రక్తం మరకలు వరండాలో ఎవరో కదలిన చప్పుడైంది. దూరంగా కారు ఆగిన ధ్వని వినిపించి ఆగి పోయింది. చలపతి వరండాలోకి వచ్చాడు. ఎదురుగా ఉన్న రాయి కొట్టుకుని తూలి క్రిందపడి తమాయించుకున్నాడు. టార్చి చేతిలోంచి జారి క్రింద పడింది. క్రింద పడు తూనే ఆరిపోయింది. వెతికి తీసుకున్నాడు చలపతి. బటన్ నొక్కితే వెలగడంలేదు.

'చలపతీ' అన్నాడు రాజు

'ఊఁ'

'వెలగడం లేదు ?'

'ఊహుఁ'

'ఎలా'

రాజు కంఠంలో భయం నిండుగా అలుము కుంది.

చలపతి మాట్లాడలేదు. పెదాలమధ్య సిగిరెట్ నిప్పులో దమ్ములాగినప్పుడల్లా అతని ముఖం గంభీరంగా కనిపిస్తుంది.

'ఏమైంది అడిగాడు రాజు.

'బల్బు...'

'బల్బు ?'

'పగిలిపోయిందనుకుంటాను.'

రెండుక్షణాలు ఆగి 'కేండిల్స్ తేలేదా ? అడిగాడు రాజు.

'తీసుకు వద్దామని డ్రాయర్లో పెట్టేసి మర్చి పోయాను.'

పైన ఎవరో పరుగెట్టిన ధ్వని

గాజుల గల గల

రాజు గోడకు ఆనుకుని నుంచున్నాడు. భయంతో నిలువెల్లా వణికి పోతున్నాడు చెమటతో షర్టు తడిసిపోయింది

'ఇక వెళ్ళిపోదాం' అన్నాడు రాజు.

చివరిసారిగా చూస్తాను. టార్చి వెలుగు తుందో లేదో' అన్నాడు చలపతి.

ఎవరో స్త్రీ దగ్గరకు వచ్చి ఆనుకుని ముఖంలో ముఖంపెట్టి నవ్వినట్లనిపించింది రాజుకు.

'బాబోయ్' పొలికేక పెట్టి ముందుకు తూలాడు రాజు. ఎవరో తనను బలంగా పట్టుకున్నట్లనిపించింది చొక్కా చిరిగి పోతుంది. గాలిలో తేలిపోతున్నట్లనిపిస్తుంది, కేకలు పెడుతున్నాడు. చలపతి చేతిలో టార్చి క్రిందపడిపోయింది. రాజు అరిచిన అరుపులకు గుండెలు అవిసిపోయాయి. పిచ్చిగా భయం కమ్ముకుంది. నరాలన్నీ బిగుసుకుపోసాగాయి. కాళ్ళు వణుకుతున్నాయి. రాజు కదలలేక అరుస్తున్నాడు. చలపతి బైటకు పరుగెత్తాడు. టప టప ధ్వని కాలు జారింది. మెట్లు విరిగి కూలిపోయాయి చలపతి అరచిన కేక ప్రతి ధ్వనిలో కలసి ఆగిపోయింది.

పెద్ద పెద్ద అడుగులు వేసుకుంటూ ఎవరో పరుగెత్తారు.

దూరంగా ఒకటి కొట్టారు.

ముకుందం పరుగెత్తుకుంటూవచ్చి కారులో కూర్చున్నాడు. మనిషి ఆపాద మస్తకం వణికి పోతున్నాడు.

'ఏం జరిగింది ?' అడిగాడు డ్రైవింగ్ సీట్లో కూర్చున్న నారాయణ.

'ముందు కారు పోనీయ్'

కారు కదిలింది.

ముకుందం గుండెలు అలుపు తీర్చుకుంటు న్నాయి. తారురోడ్డుమీద హెడ్‌లైట్స్ వెల్తురులో కారు జారిపోసాగింది. వణుకు తున్న పెదాల మధ్య సిగిరెట్ పెట్టి వెలిగిం చాడు ముకుందం ప్రక్కనే ఉన్న వాటర్ బాటిల్ మూత తీసి నీళ్ళు కొద్దిగా త్రాగి తిరిగి మూత పెట్టాడు.

'చచ్చాయనుకున్నాను' అన్నాడు ముకుందం

'అసలేం జరిగింది ?' అడిగాడు నారాయణ

హెడ్‌లైట్స్ మలుపు తిరిగి తారురోడ్డును వెదుక్కుంటున్నాయి

'చెప్పు'

'మేడలోపలకు వెళ్ళాను. బాగా పొదు బడిపోయింది. లోపల పైకి పోయేందుకు మెట్లున్నాయి. ఎక్కుదామనుకునేంతలో పైగదిలో నుండి నా హృదయం పగిలి పోయేట్లు పెద్దగా అరుపు వినిపించింది. ఆ తర్వాత ఎవరో పరుగెట్టిన ధ్వని నేను చూస్తూండగానే మెట్లన్నీ కూలిపోయాయి.' అన్నాడు ముకుందం.

నారాయణ మాట్లాడలేదు

ముకుందం వాటర్ బాటిల్ మూతతీసి మరి నాలుగు గుటకలు మింగి. వాటర్ బాటిల్ మూతపెట్టి కళ్ళుమూసుకుని జారగిలబడ్డాడు.

ఊరు పరుగెత్తుకుంటూ ముందుకు రాసాగింది.

## విధి వక్రించింది

(12 వ పేజి తరువాయి)

యింకా ఆశ్వాలు తీరలేదు. అందుకే యీ వేదం

రెండవసారి...' అని అరుస్తున్నాడు.

ఆ కేక, ఆ మాట చెవులకు భయంకరంగా వి వచ్చింది. నిర్మలమైన ఆకాశంలో కలవరం బయలుదేరింది. యెక్కడో పిడుగు పడ్డయింది. పట్టపగలే నక్షత్రం రాలింది యెక్కడో.

'మూడవ — రి...' అని అరుస్తున్నాడు.

ఆకేక సత్యనారాయణగారి చెవులకు విని పింపకముందే ఆయన ప్రాణవాయువు ఆకా శంలో కలిసిపోయింది.